## ఆత్మసంభంధమైన కట్టడపురాయి నెం: 151

# జీవించుచున్న దేవుని యొక్క సన్నిధిని ప్రత్యక్షపర్చుట

## (To Manifest the Presence of the Living God)

కీర్తనలు 139:6 “వెనుకను ముందుకు నీవు నన్ను ఆవరించియున్నావు నీ చేయి నా మీద ఉంచియున్నావు”.

క్రీస్తు యొక్కరాకడ మరియు క్రీస్తు యొక్క కనబడుట మధ్య బేధము మీలో ఎంతమందికి తెలుసు? అవి రెండు రెండు వేర్వేరు మాటలు. ఇప్పుడు కనబడుట, మరియు త్వరలో రాకడయైయున్నది. ఆయన ఒకప్పుడు సంఘములో చేసిన కార్యములను చేస్తూ ఆయనమన మధ్యలో కనబడుట. ఇప్పుడు, ఆ సంఘములో నీవు భాగమై యున్నావు, మరియు కృప ద్వారా నీవు నమ్ముతావు (ఎఫెసీ 2:8-9) నేను ఆ సంఘములో సభ్యుడనై యున్నాను.

సోదరుడు బ్రెన్హాం ముందుకు కొనసాగాడు: ఇప్పుడు, నేను ఒక భోధకుడను కాదు. దానిని చేయుటకు నాకు విధ్యలేదు. కొన్ని సార్లు ఆ కార్యాలయమునకు పిలవబడిన దైవజనులతో ఇక్కడ నిలబడుట నాకు అయిష్టముగా ఉంటుంది. అక్కడ అపొస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, ఉపదేశకులు ఉన్నారు (ఎఫెసీ 4:11-13). అందరూ అపొస్తలులు కాదు, అందరూ ప్రవక్తలు కాదు, అందరూ ఉ పదేశకులు కారు. అందరూ సువార్తికులు కాదు (1 కొరింధీ 12:29-30)

అయితే నా సేవ సంఘకాపరి లేక ఉపదేశకుని నుండి భిన్నముగా యున్నది. నేనుకాదు. సోదరులారా, నేను కొన్ని విషయములను తప్పు చెపుతాను నన్ను మన్నించండి. కాని నా సేవ ఇదే, అదేమనగా ఆయన ఇక్కడ యున్నాడని ప్రకటించుటయే. (1)

ఒక మాధిరిలో, మోషే ఆయుగము కొరకైన దేవుని యొక్క వాక్యముతో, దేవుని యొక్క సన్నిధి నుండి వస్తున్నాడు... ఇప్పుడు గమనించండి. ఇప్పుడు మనము నిర్గమ 19:20-21లో యున్నాము..

దేవుని యొక్క సన్నిధినుండి మోషే వస్తున్నాడు. అతడు వాక్యములో యుండియున్నాడు;అతడు వాక్యములోనికి వెళ్ళియున్నాడు. వాక్యము వ్రాయబడి యున్నది, వాక్యముతో దేవుని యొక్క సన్నిధిలో అతడు యున్నాడు, మరియు ఆ యుగము యొక్క వాక్యమును అతడు కలిగియున్నాడు. అక్కడ ప్రతియుగమునకు వాక్యమున్నది. మరియు మోషేముందుకు వస్తుండగా, ఆ ప్రకారము అతని ముఖము ప్రకాశించింది (నిర్గ 34:34-35, 2కొరింథీ 3:12-16) బయటకు ప్రజలకు ఇచ్చివేయుటకు, ప్రత్యక్ష పర్చబడుటకు సిద్ధముగా, వాక్యము అతనిలో యుండెను.

అది కేవలము ధర్మశాస్త్రమైయున్నదిబీ నీవు వెళ్ళి దాని వైపుచూసి ఇలా చెప్పాలి, "నీవు వ్యభిచరించరాదు. నీవు దొంగిలించరాదు. నీవు అబద్ధ మాడరాదు. నీవు ఇది, అది, మరొకటి చేయరాదు." (నిర్గమ 20:1-17). నీవు దాని వైపు చూడవలసియున్నది. కాని ఇది ఈ యుగము కొరకు వాగ్దానము చేయబడిన వాక్యముపైకి వచ్చు ఆత్మమైయున్నది, మరియు అది ముందుకుతెస్తుంది. ప్రత్యక్ష పర్చుతుంది, రెండు ఆజ్ఞల రాతిపలకలు కాదు, కాని సజీవుడైన దేవుని యొక్క సన్నిధిని ప్రత్యక్ష పర్చుతుంది. ఎవరో తయారు చేసిన కట్టు కథతో కూడిన తలంపు కాదు లేక ఎదో ఒక మాయాజాలము కాదు, కాని దేవుని యొక్క వాగ్దానమే బయలు పర్చబడి మరియు తిన్నగా మనముందు ప్రత్యక్షపర్చబడుతుంది. ఏరకమైన ముసుగు క్రింద అదియున్నది?

"అంత్యదినములలో అది నెరవేరు తుందని దేవుడు శెలవిచ్చియున్నాడు...." నీ పాతచర్మము నుండి బయటకు వచ్చువరకు, నీ పాత తలంపులు, నీ పాత సిద్ధాంతములు నుండి, దేవుని యొక్క సన్నిధిలోనికి వచ్చువరకు; అప్పుడు వాక్యము నీకు సజీవమైన యదార్ధతగా మారుతుంది; అప్పుడు నీవు షకీనామహిమకు మేల్కొల్పబడ్డావు. అప్పుడు బైబిలు నీకు నూతన గ్రంథముగా యుంటుంది, అప్పుడు యేసు, నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యుంటాడు. నీవు ఆయన యొక్క సన్నిధిలో జీవిస్తూ, ఆదినము కొరకు సిద్ధపర్చబడిన విశ్వాసులు, యాజకులకు మాత్రమే సిద్ధపర్చబడిన సుముఖపు రొట్టెను తింటావు (లేవీ 24: 5-9). మనము యాజకులమై యున్నాము, ఏర్పరచబడిన వంశము, రాజులైన యాజక సమూహము,

పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలమై, ఆత్మ సంభంధమైన బలులను దేవునికి చెల్లించుచున్నాము. ముసుకు తీయబడిన దేవునిని చూచుటకు నీవు తెరవెనుకకు తప్పక రావాలి. దేవుడు ముసుకు తీయబడినాడు. అదే ఆయన వాక్యము ప్రత్యక్ష పర్చబడింది. (3)

ఇప్పుడు, మోషే వచ్చినప్పుడు, అతడు నోవాహు వర్తమానముతో వచ్చి యుండేవాడు. కాదు. అలాగునే నోవహు, మోషే వర్తమానముతో వచ్చి యుండేవాడు కాదు. ఆలాగునే యెహోషువ వారి వివర్తమానమును తీసుకొని యుండేవారు కాదు. యెషయా మరొక వర్తమానమును తీసుకొని యుండే వాడు, ఒక్కొక్క వర్తమానము ఒక్కొక్క యుగమునకై యున్నది. మరియు మనము జీవించుచున్న యుగములో, ఆ వాక్యము అనువదించబడినపుడు, దేవుడు ఆవాక్యమును బయటకు మాట్లాడుచు, ఆయుగములో ఆవాక్యమును జీవించునట్లు చేస్తున్నాడు, వారికి దాని యొక్క అనువాదమును ఇస్తున్నాడు. ఇది క్రీస్తులో యున్నదేవుడు. తన్నుతాను ప్రత్యక్ష పర్చుకొనుచున్నాడు, కారణము క్రీస్తు వాక్యమై యున్నాడు. మరియు వాక్యము ప్రత్యక్ష పర్చబడినప్పుడు, అప్పుడు అది ప్రతియుగములో యున్న క్రీసైయున్నాడు.

యేసుక్రీస్తు ఈ దినమున ఏమైయున్నాడో వాక్యమును చూద్దాము. ఆయన నిన్న, నేడు, నిరంతరము ఒకే రీతిగా యున్నాడు (హెబ్రీ 13:8), ఆయన ఈ రోజున ఏమైయున్నాడో, మనము ఎన్నడైనా ఆయనను తెలుసుకొనే ఒకే మార్గము ఏమనగా, ఆయన నిన్న ఏమైయున్నాడో తెలుసు కొనుటయే, అప్పుడు ఆయన ఏమై యున్నాడో మీరు చూస్తారు.

గమనించండి. ప్రతి యుగమునకు నియమించబడిన వాక్యము, ఆ వాక్యము ప్రత్యక్షపర్చ బడినపుడు, అది ఆ దినమునయున్న క్రీస్తు యైయున్నాడు (కొలస్సీ 1:26-28) అది సరిగ్గా ప్రతి ఒక్కరి దినములోయున్న రీతిగాయున్నది (4) ఒక వ్యక్తిలో వ్యక్తిగతముగా, ఆయన యొక్క వ్యక్తిగతమైన సత్యమైన ఒక ఋజువు.

ఆయన తన్నుతాను వ్యక్తపర్చుకొను చున్నాడు. అది ఆదినమునకు వాగ్దానము చేయబడిన వాక్యము, నీ ద్వారా దానికై అది వ్యక్త పర్చుకొనుచున్నది. దేవుని యొక్క గొప్పప్రత్యక్షత, సత్యమని ఒక ఋజువై యున్నది... చూడండి, ఒక వ్యక్తిలో

మాత్రమే, ఎన్నడూ ఒక గుంపులో కాదుబీ ఒక వ్యక్తిలో, ఒక గుంపులో కాదు, ఆయన గుర్తింపు ఒక వ్యక్తిలో యున్నది. నీకు అర్ధమైనదా? మెథడిష్టులతోకాదు.. బాప్టిష్టులతో కాదు. ప్రెస్బిటేరియన్ కాదు, లూథరన్ కాదు, పెంతికొస్తుతోకాదు, కాని ఒక వ్యక్తితో "నేను ఒకరిని తీసుకొంటాను, ఒకరిని విడిచిపెడతాను, నేను వారిని వేరుచేస్తాను". అది నిజము. ఇద్దరు పొలములో యుంటారు. నేను ఒకరిని తీసుకొంటాను, ఒకరిని విడిచి పెడతాను. ఇద్దరు మంచము మీద ఉంటారు. నేను ఒకరిని తీసుకొంటాను, ఒకరిని విడిచిపెడతాను". (లూకా 17:34-36).

అది ఒక గుంపుకాదు. అది పరిశుద్ధాత్మతో నింపబడి, గర్భము ధరించిన ఒక దేవుని కుమారుని యొక్క ఒక వ్యక్తిగత ఋజువై యున్నది, కాబట్టి దేవునికి లోపర్చబడండి. ఆ ప్రకారము ఆయన దేనిని లెక్కించువాడు కాదు, మరియు పరిశుద్ధాత్ముడు దానికై అది దాని జీవమును నివసిస్తూ అతని ద్వారా నాడి కొట్టుకొంటుంది, వాక్యము యొక్క వ్యక్తిగతమైన ఋజువును దానికి అది ప్రపంచమునకు, ప్రజలకు వ్యక్తపర్చుచున్నది. (5)

మన సొంత శరీరములో వాక్యము సజీవమైనది, అది దేవుని యొక్క సన్నిధిని చూపుతుంది. క్రీస్తు జీవించును. జీవించునది నేను కాదు, నేను కాదు, క్రీస్తునాలో జీవిస్తున్నాడు. జీవించున్నది నీవు కాదు, కాని క్రీస్తునీలో జీవించును (గలతీ) 2:19-21) కారణము ఆయన సజీవమైన వాక్యము నీలో జీవించును...(7)

నిర్గమనము కాలములో దేవుడు ఎన్నుకొనియున్నాడు. ఆ గుంపులోనుండి ఒక గుంపును దేవుడు పిలిచియున్నాడు... ఇక్కడ ఒక సంగతిని మీరు గమనించాలని నేను కోరతాను. వాగ్దాన భూమిలోనికి వెళ్ళిన ఇద్దరిని మాత్రమే, ఆయన కలిగి యున్నాడు. వారిని బయటకు తీసుకొని వెళ్ళటానికి దేవుడు ఏమికోరుకొన్నాడు? రాజకీయములా? సంస్థా? ప్రజలు పొరబడకుండా యుండటానికి, ఒక సహజాతీతమైన అగ్నిస్తంభము యొక్క సూచనతో, ఒక ప్రవక్తను దేవుడు ఎన్నుకొన్నాడు. (సంఖ్యా 14:13-14; నిర్గమ 14:19-25), ప్రవక్త చెప్పినది సత్యమై యున్నది. దేవుడు అగ్ని శంభములో దిగివచ్చి తన్ను తాను సత్యమని ఋజువు చేసుకొన్నాడు. ఆయన వాక్యమును చూపించాడు. అది నిజమేనా?

మొదటి నిర్గమనములో ఆయన తెచ్చినది అదియే? ఆయన రెండవ నిర్గమనము.. దేవుడు ఎల్లప్పుడు మూడులలో వెళతాడు. ఆయన మూడులలో పరిపూర్ణుడు. అది ఎల్లప్పుడు మూడులు మరియు ఏడులుయైయున్నది. ఏడు ఒక సంపూర్తియై యున్నది. మూడులు ఆయన పరిపూర్ణత, ఒకటి, రెండు, మూడు ఈడ్పులు, ఓ, అన్నీ, సమస్తమూ చూడండి? నీ తీకరణము, ఎశుద్దీకరణము, మరియు పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మము; తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ, సమస్తమూ, చూడండి? గమనించండి, మొదటి నిర్గమనములో ఆయన ఏమిచేశాడు? ఆయన అగ్ని స్థంభముతో అభిషేకించి ఒక ప్రవక్తను పంపాడు, మరియు ఆయన ప్రజలను బయటకు పిలిచాడు. అది మొదటి నిర్గమమైయున్నది. మరియు ఇశ్రాయేలు యొక్క సమయము ముగించబడినపుడు, ఆయన మరలా దేవ-ప్రవక్తను ఒక అగ్నిస్తంభముతో పంపెను. బాప్తిస్మమిచ్చు యోహాను, అది పరలోకమునుండి ఒక పావురము వలె దిగివచ్చుట చూచెను (యోహాను 1:32.34) మన ప్రభువైన యేసు అన్నాడు, నేను దేవుని యొద్దనుండి వచ్చాను, మరియు నేను దేవుని యొద్దకు తిరిగి వెళతాను" (యోహాను 16:28-30). ఈ రెండు నిర్గమనములలో, అభిషేకించబడిన ప్రవక్తను ఆయన తెచ్చాడు. అది ఆయన కుమారుడైయున్నాడు, దేవ ప్రవక్త, ఆయన ఒక ప్రవక్తగా యుంటాడని మోషే చెప్పాడు (ద్వితి 18:15-18). ఒక అగ్ని స్థంభమును కలిగియుండి అద్భుతములను మరియు సూచకక్రియలను చేశాడు, మరియు అదే ప్రవక్త అన్నాడు, "నా యందు విశ్వాసముంచువాడు, నేను చేయు క్రియలు, అతడును చేస్తాడు (యోహాను 14:12-13).

ఈ చివరి దినములలోని నిర్గమనములో అదే కార్యాన్ని ఆయన వాగ్దానము చేశాడు. మరియు ఆయన దానిని మార్చలేదు. శాస్త్రీయ ఋజువు ద్వారా, ఆత్మయొక్క సాక్ష్యము ద్వారా, ఆత్మయొక్క చర్యల ద్వారా, ఆగొప్ప అగ్ని స్థంభము మనమధ్య కదులాడుటను ఈ "రోజున మనము చూస్తాము. పునరుత్థానుడైన యేసుక్రీస్తు యొక్క సూచక క్రియలు మరియు అద్భుతములు, ప్రజలను సంఘశాఖీకరణ నుండి ఆయన యొక్క సన్నిధిలో జీవించుటకు పిలుచుచున్నది. ఒక దేశమునకు వెళ్ళుచున్నాము.

మొదటి నిర్గమనములో ఆయన ఏమిచేశాడు? ఆయన వారిని ఒక సహజమైన దేశము నుండి మరొక సహజమైన దేశమునకు తెచ్చియున్నాడు (నిర్గమ 12:37), రెండవ నిర్గమనములో ఒక ఆత్మసంభంధమైన స్థితిలో నుండి, ఒక ఆత్మ సంబంధమైన పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మములోనికి తెచ్చియున్నాడు (అపో.కా. 2:1-4), ఇప్పుడు ఆత్మ సంబంధమైన పరిశుద్ధాత్మ బాప్తిస్మము నుండి, తిన్నగా తిరిగి గొప్ప శాశ్వత దేశమైన వెయ్యేండ్ల పాలనలోనికి తిరిగి తెచ్చుచున్నాడు. అదే అగ్ని స్థంభము, అదే ఆత్మసంభంధమైన క్రమము ద్వారా అదే దేవుడు అదే కార్యములను చేస్తున్నాడు. (8)

ప్రవక్తయొక్క గర్భగదిలోనికి వెళ్ళి (సియోపా పిరమిడ్‌లో), ఏడు అడుగులను గమనించండి. దర్శకుని రాజు యొక్క సముఖములోనికి తెచ్చుటకు, కావలివాడు ఎక్కడ అతనిని సవాలు చేస్తాడు, ఏడు అడుగుల శిఖరము నొద్ద? అది ఏడవ మెట్టుయై యున్నది. అది చూపునదేమనగా మోహాను మీదయున్న అదే ఆత్మను తప్పక మనము కలిగి యుండవలసి యున్నది (బాప్తిస్మమిచ్చు యోహాను అతడు మెస్సీయాను పరిచయము చేశాడు, అతడు ప్రవక్తలందరిలో అతి గొప్పవాడు, అతడు దానిని పరిచయము చేశాడు (మత్తయి 11:7-11), మెస్సీయాను పరిచయము చేయు ఒక దాని యొద్దకు, మరలా ఒక స్థలమునకు మనము రావలసియున్నది. ఆయన ఏమైయున్నాడో తెలుసుకొనుటకు, వారు ఎడతెగకుండా వాక్యములో యుండనిదే. ఆయనను నమ్మే ప్రజలు ఎలా దానిని తెలుసుకొంటారు? బుద్ధిమంతులు దానిని తెలుసుకొంటారని, బుద్ధిలేనివారు దానిని తెలుసు కొనలేరని దానియేలు చెప్పాడు (దానియేలు 12:9-10). వారు తమ దేవునిని ఎరుగుతారు (బుద్ధిమంతులు, తె॥తా॥ దారుడు)

'ఇప్పుడు, ఈ చివరిదినములలో ప్రజలను తిరిగి వాక్యము నొద్దకు తెచ్చుటను గూర్చి ఎలా ఆయన చెప్పి యున్నాడో, ఆ ప్రకారము పెండ్లికుమార్తె తనభర్తను గుర్తిస్తుంది. (ఆమె జతను ఎరుగుతుంది. అదే బయలు పర్చబడిన వాక్యము. అందుచేతనే ఇది సంభవించవలసియున్నది. అది సంస్కర్తలతో జరుగలేదు; లూథర్లో జరుగలేదు, వెస్లీ, పెంతికొస్తు మరియు వారిలో జరుగలేదు; అది జరిగి యుండలేదని లేఖనము చెపుతుంది. కాని అది వస్తుంది; అదే, ఈ యుగమునకు వాగ్దానమై

యున్నది. మనము జీవించుచున్న యుగములో ఆయనరాకడలోనికి వస్తుంది. ఆమె తప్పక ఆయనతో గుర్తించబడ వలసియున్నది. ఏ స్త్రీయైనా తన భర్తతో గుర్తించ బడవలసి యున్నది. కారణము వారిద్దరూ ఒక్కటై యున్నారు. క్రీస్తు యొక్క వధువు ఆయనతో గుర్తించబడవలసియున్నది. కారణము వారిద్దరూ ఒక్కటై యున్నారు, మరియు ఆయన వాక్యమై యున్నాడు. సంఘశాఖ కాదు, వాక్యము, మనము వెలుగు కుమారులమై యుండవలసి యున్నది (యోహాను 12:36), మరియు వెలుగు వాక్యమై యున్నది, అది ఈ యుగమునకు వెలుగుగా మారినది. అది వాక్యము నుండి వస్తే తప్ప, మనము వెలుగును ఎలా తెలుసుకొంటాము. మంచిది, వాక్యము శరీరముగా మారినది, అదే మీరు చూస్తున్న ఈ యుగము యొక్క వెలుగైయున్నది, మూడవ దినమున (ఆయన పునరుత్థానము తరువాత) మూడవ దినము యొక్క అంతములో, నిజమైన క్రీస్తుయొక్క ప్రత్యక్షత తెలియజేయబడింది.

మొదటి దినమునకాదు; మృతమైన రూపము; రెండవరోజు ఇంకనూ అది మృతమై యున్నది! లూథర్, వెస్లీ, మొదటి దినము యొక్క ఆరంభములో చుట్టూ ఒక లోకవార్త యున్నది. మొదటి దినమున కాదు (లూథర్) రెండవ దినమున ఏమియు లేదు. మరియు మూడవ దినమున (పరిశుద్ధాత్మ యొక్క యుగములో) అక్కడ ఒక లోక వార్త దాని చుట్టూ యున్నది. అదే మనగా ఆయన నిన్న, నేడు, నిరంతరము ఏక రీతిగాయున్నాడు. అయితే మూడవ దినము అంతములో, ఆయన తన్నుతాను బయలు పర్చుకొన్నాడు. తిన్నగా వారి మధ్యకు వచ్చి, తిన్నగా తన ప్రజల మధ్యకు వచ్చి, మరియు అన్నాడు. నావైపు చూడండి; నేను అదే వ్యక్తినై యున్నాను". (లూకా 24:13-32), వారు పెంతికొస్తుకు వెళ్ళు వరకు మృతమైన రూపములు ముందుకు వెళ్ళియున్నవి. తరువాత ఆయన అక్కడ యున్నాడని లోక వార్త ప్రారంభమైనది. ఇప్పుడు, ఈ చివరి దినములలో ఇక్కడ ఆయన మనతో యున్నాడు. ఇప్పుడు, ఈ చివరి దినములలో మన మధ్య తిన్నగా కదులుచూ, ఇక్కడ ఆయన తిన్నగా మనతో యున్నాడు.

మూడవ దినము యొక్క అంతములో ఆయన జీవించుచున్నాడని, వారందరికి కనబడి ఆయన నిన్న, నేడు, నిరంతరము ఒకే రీతిగా యున్నాడని ఆయన యొక్క పునరుత్థాన సూచనను చూపించెను. ఆయన సన్నిధి యొక్క సజీవమైన ఫలములు...

ఆ దినము యొక్క అంతము నొద్ద సరిగ్గా, వారందరికి కనబడినపుడు, (ఆయన సంఘమునకు), ఆయన సజీవమైన సన్నిది యొక్క ఫలములు ప్రత్యక్షపర్చబడినవి. (లూకా 24:36–40). ఆమెన్. ఎందుచేత? వారందరూ ఏకముగా కూడారు, ఓ, ఆమెన్, మూడవదినము యొక్క అంతములో.....

నీకు అది అర్ధమైనదా? ఆమెన్, ఏలయనగా "నేను పునరుద్ధరిస్తాను," అని దేవుడు చెప్పాడు (యోవేలు 2:23–27). ఆయన ఎలా దానిని పునరుద్ధరించబోవు చున్నాడు? నలుగురు మరణపు వర్తమానికుల ద్వారా అది చంపివేయబడింది, తరువాత నలుగురు జీవపు వర్తమానికులు దానిని పునరుద్ధరిస్తారు (యోవేలు 1:1–4) మొదటిది ఎవరు? మార్టిన్ లూథర్, నీతికరణము, రెండవది ఎవరు? శుద్ధీకరణము ద్వారా జాన్ వెస్లీ. మూడవది ఎవరు? వరముల పునరుద్ధరణతో పెంతికొస్తు, పరిశుద్ధాత్మ. పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము. నాల్గవది ఎవరు? వాక్యము ఏమిటి? వాక్యము.

నాల్గవ వెలుగు రావలసియున్నది, అది అవేబుజువులను ముందుకు తెస్తుంది. గమనించండి. నీతికరణము గుజ్జును తిరిగి వెనుకకు తెచ్చింది. శుద్ధీకరణము బెరడును వెనుకకు తెచ్చింది: పరిశుద్ధత యొక్క సిద్ధాంతము. ఏది ఆకులను వెనుకకు తెచ్చింది? పెంతికొస్తువారు. అది ఏమిటి? పెంతికొస్తు వారు ఆకులు, చప్పట్లు కొట్టుట, సంతోషము, ఆనందించుట: అదే పెంతికొస్తు ఏమిటి? నాల్గవది స్వయముగా వాక్యమే. వాక్యము శరీరధారియైనది. నీతికరణము నాటబడిన తరువాత, శుద్ధీకరణము నాటబడిన తరువాత, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము తరువాత, చివరగా పునరుత్థాన సూచన యొక్క ఫలములుగా అది క్రీస్తేయై యున్నాడు. సంస్థలు చనిపోయినవి, మరలా క్రీస్తు, పిరమిడ్ యొక్క కప్పువలె, స్వయముగా ఆయనే కేంద్రమైనాడు.

మొదటి వరుస, నీతికరణము, శుద్ధీకరణము, పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మము, తరువాత కప్పువచ్చుట. అది ఏమిటి? ఆ పరిశుద్ధాత్మ పొందిన గుంపు మెరుగు చేయబడింది, ఆప్రకారము "ఆయన వెళ్ళిపోయినపుడు, ఆయన కలిగియున్న అదే పరిచర్యకు అది ఇమడగలదు, ఆ ప్రకారము ఆయన తిరిగి వచ్చినపుడు ఆయన తిరిగి మొత్తాన్ని ఎత్తబడుటలో పట్టుకొంటాడు. అక్కడ వారు నీతికరించబడ్డారు,

శద్ధీకరించబడ్డారు, మరియు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందారు. మరలా పిరమిడ్ తిరిగి నిలబడుతుంది. దేవుని ఇల్లు మరలా తిరిగి జీవిస్తుంది. మరలా జీవవృక్షము ఎదుగుచున్నది. (10)

ఇప్పుడు గుర్తుంచుకోండి, అదే మనగా క్రీస్తు మృతులలో నుండి లేచి మన మధ్య యున్నాడు. దానిని మీ మనస్సులోనికి తీసుకోండి. క్రీస్తు మృతులలో నుండి లేచి మనమధ్య జీవించుచున్నాడు. (తె॥త॥దారుడు)

ఇప్పుడు, మనము అన్ని రకములైన కదలికలను చూశాము, కేకలు వేయుట, మరియు దేవుని స్తుతించుట, అవన్నీ మంచివే. మనము భాషలలో మాట్లాడి. ప్రవచించి యున్నాము, అన్నీ చేశాము. మనము వాటన్నిటిని చూశాము. అది తిన్నగా దానితో దారి వెంబడి వస్తుంది. కాని గుర్తుంచుకోండి, చివరిది ఆయన దైవిక సన్నిధియైయున్నది. వాక్యము దానికై అది బయలు పర్చబడుట, తె॥త॥ దారుడు. ఆయన వాక్యమై యున్నాడు. శిరస్సు, వాక్యము, అది శరీరము నొద్దకు వచ్చుచున్నది. చూడండి? అప్పుడు అది వాక్యమైయున్నది, హెబ్రీ 4వ అధ్యాయము, (12,13 వచనములలో) చెప్పబడింది. ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా యుండి, ప్రాణాత్మలను కీళ్ళను, మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది. ఇప్పుడు ఆ లేఖనమును తీసుకొని, ఆదిలో ప్రవక్తల యొద్దనుండి తిన్నగా దానిని పోల్చి, తిన్నగా యేసుక్రీస్తు వచ్చువరకు దానిన పోల్చి చూడండి, మరియు అది అదే విషయమైయుండ లేదేమో చూడండి. అదే విషయము. అదే ఆయన మెస్సీ యాగా తెలియపర్చబడ్డాడు.

ఇప్పుడు ఎవరో ఇక్కడయున్న మనిషి మెస్సీయా కాదు. అది పరిశుద్ధాత్మడే మెస్సీయాయై యున్నాడు. క్రీస్తు మరియు పరిశుద్ధాత్మ ఒక్కటే, కాబట్టి శరీరమును ఎత్తబడు కృప కొరకు సిద్ధపర్చుచూ, ఇక్కడ అది సరిగ్గా శరీరములో పనిచేయుచున్నది. స్నేహితులారా, దానిని నమ్మండి. (11)

ఈ కూటములలో ఆయన కనబడుచున్నాడని మనము కేవలము గ్రహించగలగినట్లైతే, అదే ఒకేకారణము కొరకు, ఆయనలో మనకు యున్న కోర్కెలను

మనకు విడుదలచేయుట కొరకే, అయితే మనము తప్పక ఆయన సన్నిధిని గుర్తించాలి. ఇప్పుడు, నీవు ఆయన సన్నిధిని ఎలా గుర్తించగలవు. ఈ యుగమునకు వాగ్దానము చేయబడిన వాక్యము ప్రత్యక్ష పర్చబడుటను బట్టి, మోషే యుగము యొక్క వాక్యము కాదు లేక ఏయితర యుగములు కాదు. కాని ఈ యుగము యొక్క వాగ్దాన వాక్యము (లూకా 17:28-37; ప్రకటన 10:1-11). (12)

నేను నిశ్చయముగా లూథరన్ వారు వారిదినము కొరకు నిలబడుటను బట్టి, మెథడిష్టు వారు వారి దినమున శుద్ధీకరణము కొరకు నిలబడుటను బట్టి, మరియు పెంతికొస్తువారు వారిదినమున వారు నిలబడుటను బట్టి నిశ్చయముగా నేను వారిని గౌరవిస్తాను; అయితే మనము మరొక యుగములో జీవించుచున్నాము. అక్కడ దంటు పిప్పొడి, తొక్క యున్న కాలములో మనము జీవించుచున్నాము, అది దరిదాపుగా గోధుమవలె కనబడుతుంది, కాని గోధుమ తొక్కలో పటయున్నది. కేవలము తొక్క, మండుచున్న సూర్యుడు. నుండి గోధుమను కాల్చివేయకుండా కాపాడుచు దానిని బలపర్చుచున్నది. ఇప్పుడు సంఘశాఖ దానినుండి దూరముగా లాగుకొనుచున్నది. ఆ ప్రకారము అది కుమారుని కాంతిలో పండగలదు.

ఇక ఎంత మాత్రము సంఘశాఖలు పైకిలేవవు. ఇది దాని యొక్క అంతమై యున్నది. ఒక వర్తమానము ప్రారంభమైనపుడు, మనము మూడు సంవత్సరములను కలిగి యున్నాము, తరువాత వారు దానిని సంస్థగా మార్చుతారు. ఇది దరిదాపుగా, ఈ వర్తమానము తె॥తు॥దారుడు) ఇరువది సంవత్సరముల నుండి ముందుకు వెళ్ళుచున్నది మరియు సంస్థయు లేదు. అది దానిని చేయలేదు. మనము గోధుమ కాలములో యున్నాము, ఒక పంటకాలము. ఒక గొప్ప కలుపబడుట వచ్చుచున్నదని నేను వినగలను, మనము ఒక దినమున గృహమునకు వెళ్ళబోవుచున్నాము. సత్యము "ఆయన నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నాడు". (13)

మనము సత్యమును కలిగియున్నామని నేను నమ్ముతాను. నేను దానితో తృప్తిచెంది యున్నాను. నేను నమ్ముచున్నాను అదేమనగా తొక్కలు దాని నుండి దూరముగా లాగుకొనుచున్నవని నేను పరిపూర్ణముగా నమ్ముతాను. అయితే గోధుమలు పరిపక్వము చెందుట కొరకు సూర్యుని కాంతిలో యుంచబడవలెను. దానికొరకే

మనము ఇక్కడ యున్నాము, స్నేహితులారా, ఇక్కడ యున్న మన చిన్న గుంపు ప్రజలు చివరకు ఎంతగానో పరిపక్వము చెంది క్రీస్తు కొరకు, అది ఆయన బల్లమీద రొట్టెగా మారునుగాక, అదే జరగాలని నేను కోరతాను. (14).


Reference:

[1]"From That Time" (62-0713), par E-102.

[2] The Unveiling of God (64-0614M), par 129-136, 312

[3] Identified Christ of All Ages" (64-0617), par 42

[4]"Christ Is Identified The Same" (64-0415), par E-38, E-50-51

[5] "Christ Is The Mystery Of God Revealed" (63-0728), pg. 70

[6]"Seed ofDescrepancy"(65-0118), par. 126

[7] "The Easter Seal" (65-0410), pg. 39

[8] "Third Exodus" (63-0630M), pg. 40-45.

[9] "The Feast Of The Trumpets" (64-0719M), pg. 17-18

[10] "Restoration Of The Bride Tree" (62-0422), pg. 73-76

[11]"Jehovah Jireh, Part 1" (64-0402), par 193-196

[12]"The Presence Of God Unrecognized" (64-0618), par 76

[13]“Does God ever Change His Mind?" (65-0427), par 213-214

[14]"A Man Running From The Presence Of The Lord' (65-0217)par38



Spiritual Building - Stone No. 151 (New 2016) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr, 69, D-75328 Schamberg. Germany, www.biblebelievers.de,


There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. (Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).


Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) Mylavaram
Krishna Dist, A.P,Pin -521 230.
Cell: 8919519207, email: dkattupalli@gmail.com